Regd. No. HNL 18. | 12 పేజీలు 75 పైసలు | 17-12-1982 శుక్రవారం

సుగుణా
SUGUNA
మోటార్లు, పంపుసెట్లు,
మోనో బ్లాకులు.
Phone: 5189 Res. 5152
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
మద్రాసు బస్టాండ్ రోడ్డు-నెల్లూరు-1.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 50

We accept Andhra Bancard
VIMAL
VIMAL SILK HOUSE
KAPU STREET-NELLORE
PHONE : 5420

# ప్రతిస్థానం 'నువ్వానేనా' అన్నట్లుంది!

జిల్లాలో ఎన్నికల చిత్రం స్పష్టంగా లేదు; నెల్లూరు జిల్లాలో ... ఎంత స్పష్టంగా వస్తున్నా ... ఉంది ఇదికూడా! ... అభిప్రాయ మాటలు చెప్పి చెప్పగలిగి స్పష్టంగా లేదు. అయినా స్థూలంగా పరిశీలించవచ్చు.

అన్ని పార్టీలు, అందరు అభ్యర్థులు ప్రచారం ముమ్మరంగా సాగించి ... ఓటర్లను ఆకట్టుకుంటున్నారు: సుస్థిరత్వం, వ్యక్తి

**నెల్లూరు ఎన్నికల చిత్రం...**

మంచిచెడ్డల విశ్లేషణ ప్రాధాన్యం వహిస్తున్నట్టుగా ఉంది. అందువల్లనే ప్రతి నియోజకవర్గంలో విద్రోహ, ద్రోహ ... ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ఏ నియోజకవర్గమూ ఇందుకు అతీతంగా లేదు.

ప్రభంజనం కనబడటం లేదు కాని, ఇందిరమ్మగారి మాత్రం తేల్గాలేకున్నది. తెలుగుదేశం మోజు కూడా లేకపోలేదు. ఏది ఎంత అంకెమాత్రం ఖచ్చితంగా చెప్పలేము. కాంగ్రెస్ అభ్యర్థి మంచివారైతే ... కాంగ్రెస్ అభ్యర్థి ... తెలుగుదేశం అభ్యర్థి ... తెలుగుదేశం మోజు చేయూతనిస్తే తెలుగుదేశం అభ్యర్థిని గట్టెక్కించగలుగుతుంది. స్థూలంగా ఇదీ పరిస్థితి. ఏ నియోజకవర్గం వారీగా లఘు సమీక్షకు పోదాం —

నెల్లూరు కాంగ్రెసుకు క్లియర్ కట్ సీటు. బహుశా జిల్లాలో అంత స్పష్టమైన నియోజకవర్గం వెంకటగిరి తర్వాత ఇదేనేమో అనిపిస్తుంది. మొదటి నుంచి కె.వి.ఎస్. రెడ్డి అంటే అనుకూలత ఉంది. దానికి తెలుగుదేశం ... అనుకూలత ఏర్పడింది. వాటి తోడు, తెలుగుదేశం ... పుట్టా ... రామిరెడ్డి వై.టి. నాయుడు సుబ్బారెడ్డికి చేయగలమన్నారట- ఇవన్నీ కలిసి

— 11వ పేజీలో



వెంకటగిరిలో నామినేషన్ వెయ్యడానికి జన ప్రవాహంతో వెళ్తున్న జనార్దనరెడ్డి




నిజాయితీకి చోటివ్వండి-
పెళ్లకూరుకు ఓటివ్వండి!

కోవూరు నియోజకవర్గం ఇందిరాగాంధీ అభ్యర్థి

పెళ్లకూరు రామచంద్రారెడ్డికి



హస్తం

గుర్తుపై మీ ఓటు ముద్ర వేసి
అఖండ విజయం చేకూర్చండి!



-కోవూరు ఇందిరా కాంగ్రెస్ కమిటీ

# పార్టీలు అప్రధానమయ్యాయి!

రాజకీయ పార్టీల అభ్యర్థుల నిర్ణయం, నామినేషన్ల దాఖలు, తిరుగుబాట్లు, పార్టీలమార్పిడి, అభ్యర్థుల మార్పు···· ఈ గందరగోళపు పరిస్థితి మాటివపుడు కాంగ్రెసేకాదు, అన్ని పార్టీలు ఒకేవరస అనుభవిస్తున్నది. అంతేకాదు, పార్టీలు అప్రధానమై పోయాయి; వ్యక్తుల ప్రభావమే ఎక్కువగా కనపడుతుంది; దేశంలో రాజకీయాలు దివాలాకోరు దశకు చేరుకున్నాయా అనిపిస్తున్నది.

దేశంలో పార్టీ అనిచెప్పుకోదగింది, నాయకత్వం వహించేది, ప్రజలలో ఈనాడు పట్టున్నది ఒక్క ఇందిరా కాంగ్రెసుకే. తక్కిన వన్నీ పేరుకు పార్టీలే; ప్రజాదరణలేని నాయకత్వాలే. కాని అటువంటి ఇందిరా కాంగ్రెసే అభ్యర్థుల నిర్ణయంలో ఒక నిర్దిష్టమార్గాన్ని, వ్యక్తులకు అతీతమైన విలువల విధానాన్ని అనుసరించలేకపోవడం, తిరుగుబాటును అనివార్యం చేయడం, క్రమశిక్షణ అనుల్లంఘనీయమనే భయభక్తులను కల్గించలేకపోవడం, అన్నివిషయాల్లో తికమకపడడం విచారకరం.

పార్టీలోని వ్యక్తులకు తమ స్వలాభము, తమ వర్గ స్వార్థము ముఖ్యం. పార్టీ గగ... తమ వర్గీయులు రావడం, తమ వ్యతిరేకులకు పోటులేకుండా చేయడం ముఖ్యం. అటువంటి స్థితిలో తమ వ్యతిరేకులను దెబ్బతీయడానికి అనేకవాదాలు లేవదీసి తీసుకొనివస్తారు; తమకొక న్యాయం, ప్రత్యర్థులకొక న్యాయం మనస్సులో ప్రవర్తిస్తారు: పార్టీని గోతిలో త్రోయడానికి, నాయకుల కష్టకప్పడానికి ప్రయత్నిస్తారు; అది సహజము; వారి కోణం నుండి న్యాయము. కాని పార్లమెంటరీ బోర్డుకు, అగ్రనాయకులకు నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి, నిర్దుష్టంగా నడవడానికి తెలివితేటలు కలగాలి? వారిదృష్టికి అందరూ సమానులే; వారికొర్తకు, స్వాగాలకు, న్యాయానికి అందరూ సమానులుకావాలి వారు అవిరళంగా ఎప్పుడు వ్యవహరించలేకపోతారో, వారు ఎవారు తలవాళ్ళక పరిశీలన నిర్ణయాన్ని వదిలేస్తారో అవాడే పార్టీ అన్నా, నాయకులన్నా విశ్వాసంలేకుండా పోతుంది; భయభక్తులు లేకుండాపోతాయి; క్రమశిక్షణ తర్కం అంటే నిర్భయమై పోతుంది.

ఈనాడు మనరాష్ట్రంలో అదే జరిగింది. అభ్యర్థుల నిర్ణయం పాక్షికమే కాదు, అన్యాయం, అక్రమంగాకూడా జరిగింది. అందువలనే అసంతృప్తికి తోడు, వ్యక్తిగతంగా అవకాశం ఉంది. కాంగ్రెస్‌వాదులు నామినేషన్లు వేశారు: ఉపసంహరించుకోవాలనుకొని పార్టీ ఆదేశిస్తే పెడచెవినిపెట్టారు: కొందరు అధికారిక అభ్యర్థులనే స్వతంత్రంగా ఓడించాలని ఉన్నారు; కొందరైతే పార్టీకివలాపెట్టి, ఇంకొకపార్టీలో దూకుతున్నారు. కాంగ్రెస్ అంటే పార్టీ అందరిదీకాదని, పదవులు ఇవిగలిగిన కొందరువ్యక్తులదే నని అభిప్రాయం కాంగ్రెస్‌వాదుల్లో రోజురోజుకు దృఢంగా నాటుకొనిపోతున్నది. కాంగ్రెసేనట్లు ఇతర పార్టీలు ఇంకా దౌర్భాగ్యస్థితిలో వున్నాయి. నిన్న మొన్న పుట్టి, ప్రగల్భాలతో ప్రారంభమైన శ్రీ రామారావు తెలుగుదేశంపార్టీ మరీమరీ అధ్వాన్నంగా తయారైంది. పెద్దపెద్దమాటలు, గుండెలో సినిమాపక్కీలో గొప్పగొప్ప నీతులు నియమాలు వినిపించడంవల్లింపడం; నియంతలని, దర్పాలని ఇతరులను నోటికివచ్చినట్లు దుర్భాషలాడడం తప్ప. అందరికంటే తాను దక్షిణభారతంలో, తనపార్టీ నిలకడలేనిదని రుజువుచేసుకున్నారు రామారావు. నెల్లూరులో జరిగిన తతంగం చూశాము: రాత్రికి రాత్రే ఇదేవరుస! అందువల్లనే అవకాశకంగా అపార్టీ మీద తిరుగుబాటుచేశారు; తమక్రమ అన్నీ తొలగిపోయినట్లు ప్రకటించారు.

రాజకీయపార్టీలు, నాయకులు ఈ విధంగా తయారైతే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏమవుతుంది? దేశంగతి ఏమిటి? అది ప్రతిఒక్కరిలో ఆవేదన కలుగుతున్నది. ఎన్నికల మీద తిరుగులేని ఉంటున్న ప్రభావ ప్రజాభిప్రాయాలను గమనించినప్పుడు మరీ మనస్సు కలవరపడుతుంది. ఈ దుర్గుణాలు, దుర్లక్షణాలు ఏమి చేసి జరుగుతున్నారో, ఏ ప్రమాదం ముంచుకొస్తున్నదో మరి!

# ఈ రాజకీయ కశ్మలంలో భాగమే ఎన్. టి. ఆర్. తెలుగుదేశం!

ఎన్. టి. రామారావుగారు ఆంధ్రుల ఆత్మాభిమానం పరిరక్షించేందుకు కంకణం కట్టుకొని 'తెలుగుదేశం' పార్టీ నెలకొల్పానని అన్నాడు. ఆంధ్రుల భవిష్యత్తును ఢిల్లీ నగరవీధుల్లో దళారులు, దగుల్బాజీలు నిర్ణయిస్తూ, ముఖ్యమంత్రులను అవమానపరుస్తూ, 'క్షణక్షణముక' అన్నట్లు రాష్ట్రనాయకత్వాన్ని మార్చేస్తున్నారని

## జనవాణి

ఆయన తెగనివర్శించాడు. అప్పట్లో ఆయనమాటలు ఆంధ్రులను బాగా ఉర్రూతలూగించడం సహజమే.

అతే ఈవేళ మాటలోతే, ఆయనకూడా అవనేచేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇందిరాగాంధీ ముఖ్యమంత్రులనుమారిస్తే ఎన్. టి. ఆర్. అభ్యర్థులనే మార్చేస్తున్నాడు. ఇందిరాగాంధీ ఆంధ్రులను అవమానపరిస్తే, ఎన్. టి. ఆర్. కూడా అంతకు తక్కువేమీ కాదనిపిస్తున్నాడు.

ఆంధ్రుల ఆత్మగౌరవం అంటూ ఆయన పల్కిన భీకరాలన్నీ ఉత్తబూటకం అని నామినేషన్ల ఘట్టంలోనే తేలిపోయింది. తన ఆత్మగౌరవం మీదతప్ప మరెవరి ఆత్మగౌరవం మీద, తన రాజకీయ ప్రయోజనం మీద తప్ప, మరెవరి రాజకీయ భవిష్యత్తు మీద ఆయన దృష్టి ధ్యానం లేవనికూడా తేటతెల్లమైపోయింది. ఆయన ఉపన్యాసాలన్నీ ఆంధ్రులను అందంగా మోసగించేవేనని ... తేలింది. కిరాయిటి అను మాత్రమైనా లేవని; రేపు ఆంధ్రుల భాగ్యశాలి ఆయనే గద్దెక్కినా ఆంధ్రుల ఆత్మాభిమానం పదిలంగా నిలబెట్టగలడన్న నమ్మకం ఈ పాటికే రామారావుగారు వెల్లడిచేశారు.

తన నిజస్వరూపాన్ని ఇంత త్వరగా బయటపెట్టి, తెలుగువారి భ్రమలు తొలగించినందుకు రామారావుగారికి ధన్యవాదాలు.

ఎన్. టి. ఆర్. కానీ, ఆయనపార్టీ కానీ ఎక్కడో పైనుంచి ఊడిపడలేదు. అది ఈనాటి రాజకీయ కశ్మలంలో ఒకభాగమే! దానివల్ల ఆంధ్రులకేదో ఒరుగుతుందనుకోవడం భ్రమ.

నెల్లూరు — జి. రావు

### హారన్ల మోత

టౌన్లో హారన్ల మోత దుర్భరమవుతోంది. ఎయిర్‌హారన్ లేని లారీలులేవు ఇప్పుడు. చెవులుతూట్లుపడిపోతున్నాయి. వీధిలోకి రావాలంటే భయంగావుంది. ఏ వాహనంక్రింద ప్రాణాహారి అవుతుందో అనే భయం ఒకటుండనేవుందనుకోండి; దాంతోపాటు ఇప్పుడు ఇంటికి తిరిగి వచ్చేసరికి చెవుడు వస్తుందేమోననే భయమూ ఏర్పడింది.

లోగడ రాములుగారు ఎస్. పి. గా వుండగా, ఈ హారన్లమోతలను అరికట్టడానికి కొన్నాళ్ళు చర్యలు తీసుకున్నారు. ఐతే తర్వాత పోలీసువారు దాన్ని గూర్చి పట్టించుకోలేదనుకోండి. ఇప్పుడుకూడా పోలీసులు కాస్త కరుగ్గావుంటే, ఈ మోత ఆగిపోతుంది. మరి పోలీసులు అంత కచ్చితంగా-ముఖ్యంగా లారీవాళ్లతో-వుండగలరా?

—ఒకబాధితుడు

### ఓటు ఎవరికి- కాదు, ఎందుకు?

ఈ ఎన్నికలలో ఓటు ఎవరికివేయాలి- అనికాదు నాసమస్య: అసలెందుకు

—తరువాయి 8 వ పేజీలో


రాశి సిమెంట్

నిలకడలేని బజారు ధరలతో నిమిత్తంలేకుండా నిర్ణీత కంపెనీధరలకే ఎల్లప్పుడూ విక్రయించునదే

దేవరాయ ఏజెన్సీస్

హెడ్డాఫీసు: పొగతోట - బ్రాంచి: దర్గామిట్ట

నెల్లూరు - ఫోన్: 4343



సమైక్యత, కష్టించి పనిచేయడం మన ధ్యేయం

★ ఆంధ్రప్రదేశ్ పవిత్ర దేవాలయాలకు, మసీదులకు, గురుద్వారాలకు, చర్చీలకు నిలయం.

★ ఇక్కడ ప్రజలు మతపరమైన అన్ని పండుగలను సమైక్యంగా జరుపుకుంటారు.

★ మన రాష్ట్రంలో కుల, మత విచక్షణ లేకుండా జాతరలు, మేలాలలో ప్రజలందరూ పాల్గొంటారు.

★ ఈ సమైక్యతను, సంఘీభావాన్ని యిదేవిధంగా కొనసాగిస్తూ అందరి సంక్షేమానికి కలిసి కట్టుగా కృషి చేద్దాం.

డి. ఐ. పి. ఆర్.-ఎ. పి. Letter No. 32174/Advt. II/c3/82-1

# మాటకచేరి

జామందులవారి కెందుకో మన జానపద కళారీతులమీద ఉన్నట్టుండి దొరెకంత అభిమానం పొంగిపోర్లి. మొన్నీ మధ్య హైదరాబాదు నగరంలో ఏర్పాటైన వాయుగురోజులపాటు రాష్ట్రస్థాయి జానపద కళోత్సవాలు జరిపి చేతులు దులిపేసు

## ఇన్ని జానపద కళలు మనకింకా మిగిలి వున్నాయా?

కున్నారు. ఆ ఉత్సవాలను కళ్ళారా చూసే అదృష్టానికి నోచుకోలేని మన బోంట్లు, కనీసం పత్రికల్లో అయినా వాటి వైభవం చూడాలనుకోవటం సహజమేగానీ, మనపత్రికలకు అటువంటి 'ఎల్లరమల్లర' విషయాలు పట్టించుకునే దృష్టి ఎక్కడిది? 'ఉత్సవాల' ను చూడలేకపోయినా, వాటికి సంబంధించిన ఆహ్వాన పత్రం చూస్తేనే ఒళ్లు పులకరించిపోయిందంటే నమ్మండి. ఇంకా ఈ తెలుగుదేశంలో ఇన్ని జానపదకళారీతులు సజీవంగా వున్నాయా అని ఆశ్చర్యమయింది. ఎన్ని కళలు, ఎన్ని ఆటలు, ఎన్ని నాటకాలు! తెలంగాణా ప్రాంతంనుంచి దప్పుల నృత్యం, కాటిపాపలు, చిందుభాగవతం, పోతి, కిన్నెర, పిట్టలదొర వేషం, శారద కథ, యక్షగానం, హరదాసులు, బహురూపుల వగైరా జానపద ప్రక్రియలు ప్రదర్శిస్తారని ఆహ్వానపత్రంలో వేశారు.

రాయలసీమప్రాంతం నుంచి తప్పెట్లు ఉరుములు, తెంపునాటకం, వీధినాటకం, చెక్కభజన, తోలుబొమ్మలు, పోతి, గుర వయ్యల నృత్యం వేశారట. సర్కారుజిల్లాల వారు పగటివేషం, పులివేషం, బుర్రకథ, జముకులకథ, గరగలు, వీరనాట్యం, బొమ్మలాట, కత్తిసాము, తప్పెటగుళ్ళు, బుట్టబొమ్మలు, కోలాటం, పల్నాటియుద్ధం వగైరాలు ప్రదర్శించారట. నెల్లూరు నుంచి గంగిరెద్దుల్ని తీసుకెళ్ళారట. ఇవి గాక ప్రతిప్రాంతానికి చెందిన జానపద సంగీతంకూడా మధ్య మధ్య ఏర్పాటు చేశారట.

ఈ వివిధ జానపద కళాప్రక్రియలలో

—కొరవ 10 పేజీలో





డిస్కో తనువు, మనస్సు పులకింపజేసే సబ్బు

మత్తెక్కించే నిండు సుగంధం

స్టాకిస్టు కుమార్ ఏజెన్సీస్

నె ల్లూ రు.


# వ్యధార్త జీవుల యధార్థ దాధలు- భరద్వాజవారి 'జీవన సమరం'

**★★ డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం ★★**

వాస్తవాన్ని వాస్తవంగా చెప్పే కథకులెందరో ఉన్నారు తెలుగులో? వాస్తవంలోని వాస్తవం చెప్పటం డాక్టర్ భరద్వాజకు బాగా తెలుసు. వాస్తవం జీవితం; వాస్తవంలోని వాస్తవం జీవనసమరం.

వ్యక్తులతో యుద్ధంచేసేటి ఆడు గు దారైనా పలాయనం చిత్తగించవిపీయడు. పలాయనం పిరికివాడి లక్షణం. దరిద్రం మనిషిలోని పిరికితనాన్ని పోగొట్టి అతడి పిరికిలిని బిగింపచేస్తుంది: బిగించిన పిడికిలిలోని సత్తువ ప్రాపంచిక జగత్తులను పిడుగు పర్వతాన్ని పగులగొట్టినట్లుగా- ధ్వంసం చేస్తుంది అమ్ముక్కల్లో జీవితం నగ్నంగా, వాస్తవంగా వైవిధ్యంతో కనపడుతుంది. ఒకపూర్ణమైన అఖండం ఖండ ఖండాలుగా విడివడినా ప్రతిశకలం ఒక పూర్ణంగా భాసిస్తుంది. ప్రతి శకలంలో ఒక చరిత్ర వినిపిస్తుంది. చరిత్ర హీన మని చెప్పబడే ఈ ముక్కల బతుకుల్లో చరిత్రకు పూర్వకావ్యే కల్పించే చిత్ర లను దర్శించి అంతర్మథనంతో అవిష్కరించటమే వాసవంలోని వాస్తవంచెప్పే తీరు. జీవనసమరం వాసవంలోని వాసవంలోని సామాన్యులు జీవితంతో చేసే పోరు. వాళ్ళకాపోరు జీవితసత్యం: కళాకారుడికి అసత్యం సత్యాన్వేషణకు తోర్పడే దర్శనమాత్రం.

రచయిత మాటల్లో "జీవనసమరం"- 'వ్యథార్త జీవుల యథార్థగాధల' సంపుటి. అందులో యాభై రెండు గాథలున్నాయి. సమసమాజం క్రిందిపొరల్లో జీవించే జీవితాల బ్రతుకుపోరాటం తెలిపేకథలివి. జీవించటానికి సామాన్యుడు పడే బాధ వ్యథ. రెక్కాడినా డొక్కాడని ఆర్థిక దౌర్భాగ్యంవల్ల కలిగేవేదన ఆర్తి. ఆకలిమంటల్లో దహింపబడుతున్న జీవితంలోని అమృతవాన్ని పిండుకుంటూ సమాజానికి శిథిలశిల్పాలుగా మిగిలిన వ్యవస్థలోని అసత్య సత్యాన్ని మూగ గొంతుకలతో వ్యాఖ్యానిస్తున్న కరుణార్ద్ర గాథామూర్తులు జీవులు. జీవించే హక్కు అందరికీ వున్నా జీవించే వ్యవస్థలేదన్నది ముక్తకంఠంతో సామాన్యజీవితాలు చెబుతున్న సత్యం యథార్థం. జీవితం కథ కాదని వదలలేనిసే కష్టకపోరాటమని ముగింపులేని ముక్కోణ ఆసే తీర్పుచెప్ప

అనుభవ కథనంగాథ. వీటన్నింటినీ వర్ణచిత్రంగా శిల్పించి, రేఖామాత్రంగా ప్రదర్శించే వాఙ్మయ ప్రక్రియ "జీవనసమరం" ప్రస్థానం.

లక్షణంగా లేని జీవితగాథలని చిత్రించిన ఈ ప్రక్రియకు లక్షణం చెప్పటం కష్టం. అయినా ఇందులో చిత్రించిన ప్రతి సజీవచిత్రం చెప్పించే ఒకకథ: రచయిత కలంకార్చిన కన్నీరులా దాన్ని స్పందించ చేసినతీరుగాథ. గాథ భరద్వాజకథనంలో ప్రాపంచికార్థాన్ని ప్రకాశనంచేసుగాని అత్యుదయంలేని రచనలోని పురాణ ప్రతీకలాగా జీవిస్తున్న అభినవార్థాన్ని అభివ్యక్తీకరిస్తోంది. జీవితం పాతదైనట్టుగానే గాథ అనే పేరుకూడా పాతదే అయితే జీవితసమస్యలు జీవితాలకే కొత్త అర్థాన్నిలాగా, మాపే కొత్త పుంతల్లాగా ఈ 'యథార్థగాథ' కూడా కొత్తరూపంతో కొత్తపోకడలుపోయింది. ఆకారానికి వైవిధ్యం, అపోహకలకు గమనంచేస్తుంది డాక్టర్ భరద్వాజ. విశేషించిమాత్రే ఈ ప్రక్రియకు అయిదులక్షణాలు పంచప్రాణాల్లో పనిచేసు గోచరిస్తాయి. అవి:-

1. వస్తువెన్నుకునే తీరు
2. కథనం చూపే పోకడ
3. పాత్ర పలికే మాట
4. రచయితచేసే వ్యాఖ్య
5. పరికరం మిగిలే సమన్వయం

చరిత్రకెక్కని పీటిగాథల్లో ఎందరెందరగా పడివున్న చిందిల బతుకుల వికృతి హాస లు భూకద్దాంతకూడా అందని భూతకాలంలోపాటి అందులోని వాస్తవంగాన్ని కలావిష్కృత గళంతో సంకరానికి పూనుకోవటం ఈ గాథల్లోని వస్తువెన్నుకునేతీరు. వార్తంలోని విలక్షణంగా, ఛాయాచిత్రం కంటే సజీవంగా, రేఖాచిత్రం కంటే స్ఫుటంగా, చరిత్రకంటే వాస్తవంగా, పాత్ర చిత్రణకంటే వాస్తవంగా, వర్ణచిత్రంకంటే ధ్వని చిత్రంగా, మాటలకంటె గాఢతనంగా, నాట్యంగా కంటే భవ్యంగా తోలిమలుపు సాగనులో, మలిమెరుపు వసుములో, ప్రక్రియను సమంగా ఊరేలా చెప్పే వైఖరి భరద్వాజ కథనం చూపిసారు. ఈ గాథల్లో పాత్ర పలికేమాట బ్రతుకు ఊరికే కూడుకుపోతూ కాన ఊపుకోసం గుండె గొంతుకలకేసే కోరస, బాంబి జీవిలా, తీవి కోరికలా మావిచిలువలా చేసి తిగాలావంటి దిక భగ్న స్వప హింస, వాటిని సహానుభూతిని, వాటి వృత్తుల్లోని మడిగుండాల వస్తురాలనుపూని పని

—కొరవ 10వ పేజీలో





ఇదిగో! క్రొత్త

ప్రెస్టేజ్

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి నెల్లూరు

Kelvinator Service Service Service ALLWYN

FOR GENUINE SPARES, RELIABLE & EXPERT SERVICE OF ALL MAKES OF REFRIGERATORS & AIR CONDITIONERS

— CONTACT —

బాబు ఎలక్ట్రానిక్స్ కాపువీధి - 1 ,

PHONE : 4212 & 5078

నేడే ప్రారంభం

కలర్ కాంప్లెక్స్

మ్యాచింగ్ బ్లౌజ్ షోరూమ్

గద్దంవారి వీధి-నెరు.

(కాపువీధి ప్రక్కనందు)

మా వద్ద మ్యాచింగ్ జాకెట్లు, పావడలు, ఫాల్లు, కారీఫార్స్.

రాయితీలు లభించును.

ఉచితం: రూ. 10/- లు పైన కొన్న ప్రతివారికీ స్టీలు సామాను యివ్వబడును.

# వెనకబడిన కులాలకు మొండిచెయ్యి చూపారు!

జిల్లాలోని వెనకబడిన [illegible] వర్గాల అభ్యర్థుల [illegible] రాజకీయ [illegible]

అయ్యా! హరిజన గిరిజన [illegible] వెనకబడిన [illegible] 51 మంది అభ్యర్థుల [illegible] అంటే దాదాపు 63 శాతం [illegible] వారైతే ఈశాతం 75 దాకా పెరుగు[illegible] ఈ 51 మందిలో ఎంత మందివున్నారో తెలుసా? [illegible] 11 శాతం [illegible]

**51 మంది అభ్యర్థులలో రెడ్లు 23 కమ్మవారు ఆరుగురు**

**కాంగ్రెస్ తెలుగుదేశం జనతా, బి.జె.పి. కమ్యూనిస్టు అభ్యర్థుల్లో వెనకబడిన కులాలవారు ఒక్కరూ లేరు!**

[illegible] రెడ్లు 23, కమ్మ వారు ఆరుగురు [illegible]

— 7వ పేజీ

# రాష్ట్ర రాజ్యంలో ఎప్పుడూ ఘర్షణలు గందరగోళాలేనా?

అంకయ్యగౌడ్ రాజ్యంలో [illegible] ఎప్పుడూ ఘర్షణలు, గందరగోళాలేనా? [illegible]

11 [illegible] 40 మంది [illegible] ఎ. ఎల్. ఎ. [illegible]

[illegible]

## జిల్లా వార్తలు

[illegible]

ఘర్షణలు

[illegible] 12 [illegible]

— 7వ పేజీ


# రైతుల పాలిటి కల్పతరువు రామగుండం యూరియా.




ఆంధ్రప్రదేశ్ లో తయారు చేయబడుతున్న యూరియా, రామగుండం యూరియా.
అన్ని పంటలకు, అన్ని కాలములకు అనువైన ఎరువు.
వాడండి రామగుండం యూరియా.

## స్వస్తిక్ బ్రాండ్ యూరియా

FCI

దీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
అమ్మకపు విభాగము 6-2-30/C, లకిడి కా పూల్, హైదరాబాదు-500 004.



# వెంకటగిరి సమితిలో తుఫాన్ దుప్పట్ల కుంభకోణం!

ధరహాలాడుతున్నారట. అప్పుడు అక్కడ అవసరపాక్షిగావున్న పి.డి.వి.లూరు ఎస్.ఐ.ని కూడా అదేవరవలో రెండురాళ్ల తప్ప పంకరించిపోయాయంటున్నారు.

అక్కడ్నుంచి ప్రారంభమయ్యాయి ఘర్షణలు. మర్నాడు మార్క్సిస్టు పార్టీకి చెందిన ఏటూరు సుధాకరరెడ్డి అనే యువకుణ్ణి కాం. కాం. ముఠావాళ్ళు, అతని యింటి ముందర్నే బరిసెలతో పొడిచారట. చావు బ్రతుకుల మధ్యవున్న అతణ్ణి నెల్లూరు పెద్దాస్పత్రికి చేర్చారు. ఈ హత్యా ప్రయత్నంతో ఊళ్ళో ఉద్రిక్త వాతావరణం అలుముకొన్నది.

14 తేది ఉదయం పెనదోలు వెంకురెడ్డి అనే రైతును మార్క్సిస్టు పార్టీకి చెందిన కొంతమంది హెంటో నిలేసి కొట్టారట. వెంకురెడ్డిని కూడా హాస్పిటలుకు తరలించారు.

ఇట్లా ప్రారంభమయ్యాయి మన ఎన్నికలు. అవి ఇంకా ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఉధృతం అయ్యేట్టున్నాయి; అనేక ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ఉన్నాయి. పోలీసు ఎప్పటి పోలీసు మాదిరికాకుండా, మిలిటరీ అప్రమత్తతతో వుండకపోతే ఈ సారి ఎన్నికల్లో రక్తపాతం తప్పనిసరి అయ్యేటట్టుంది!

### తడ విప్రో క్లబ్బు

తడలోని విప్రో ఫ్యాక్టరీ ఉద్యోగులు 12 తేది ఒక రిక్రియేషన్ క్లబ్ స్థాపించుకున్నారు; దీన్ని విప్రో జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. ఇ. రెడ్డి ప్రారంభించారు. తడలో విప్రో ప్రారంభమై రెండేళ్ళయింది; ఈ రెండేళ్ళలో వంద మిలియన్ల బ్యాటరీలు- అంటే పదికోట్ల- ఉత్పత్తి చేశారు. ఈ విజయాన్ని ఉద్యోగులు ఘనంగా, సంబరంగా జరుపుకొన్నారు.

అనాటి సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ కె. ఒనమురా ప్రారంభించారు; శ్రీ

జిల్లావార్తలు
(5వ పేజీ తరువాయి)

ద్వారకనాధరెడ్డి రిక్రియేషన్ క్లబ్ గ్రంధాలయంలో పుస్తకావిష్కరణ చేశారు. సాయంకాలం ఆటల పోటీలు, నాటకాలు వగైరా జరిగాయి.

### వెంకటగిరి దుప్పట్లు ఏమయ్యాయి?

వెంకటగిరి సమితిలో రెండేళ్ళ కిందట జరిగిన దుప్పట్ల కుంభకోణం ఇప్పుడు బయటపడింది. దొంగలెవ్వరో ఆర్నెళ్లకు అన్నట్లు 1979 తుఫానులో ముసలీముతకకు, పేదసాదకు యివ్వమని ప్రభుత్వం సరఫరాచేసిన దుప్పట్లు ఏ పాతాళ భైరవి మాంత్రికుడి మంత్రమహిమలోనో అంతు లేకుండా పోయాయట. మొత్తం ఇరవై రగ్గులు, ఎనభై దుప్పట్లట; ఖరీదు పదివేల రూపాయలుందాకా వుండవచ్చునంటున్నారు. బలహీనవర్గాల ఆర్థిక సహాయసంస్థ వీటిని సరఫరా చేసిందట.

ఆసరుకు 1980 ఫిబ్రవరిలో వెంకటగిరి సమితికి లారీలో వేసి పంపించారట. అప్పటి సమితి సిబ్బంది ఆ సరుకును ఫిబ్రవరి 20తేదీన బట్వాడా తీసుకున్నారట; సమితి రికార్డు గోడౌన్లో భద్రపరచిందట.

అంతే; తర్వాత ఆ దుప్పట్లు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. వృద్ధాప్యపు పెన్షన్లు పొందుతున్నవారికిగానీ, పేదసాదలకుగానీ, ఒక్కరికైనా వాటిని పంపకం చేసిన దాఖలాలులేవట. చేసిన కాగితాలు చేసినట్టేవున్నాయి; లోపల దుప్పట్లు మాత్రం మాయమైపోయాయి! రెండేళ్ళదాకా వాటి గూర్చి ఎవరూ పట్టించుకొన్నట్లులేదు. మొన్న 18తేది సమితి అధ్యక్షుడు శ్రీ అల్లా ఈశ్వరయ్య ఈ విషయం తెలుసుకొని, దర్యాప్తు ప్రారంభించాడట.

ఇంకా ఏమిదర్యాప్తు! అవి ఎప్పుడో వాతాపి జీర్ణం అయిపోయివుంటాయి! తుఫాను బాధితులకు పేదసాదలకు యివ్వమని పంపిన దుప్పట్లకుకూడా కక్కుర్తి పడేవాళ్ళను ఏమనాల్నా. సంఘద్రోహులనాల్నా? ఇటువంటి దుప్పట్ల కుంభకోణం ఒక్క వెంకటగిరిలోనేకాదు; విచారిస్తే ఇంకా కొన్నిచోట్లకూడా జరిగివుంటది. ఐతే విచారించె దిక్కేది! అందరూ పెద్ద మనుషులే!

### తాముమారవుతున్న తాము!

నెల్లూరు మైపాడుకోర్టు గోడౌన్న రోడ్లు భవనాలశాఖ కార్యాలయానికి చెందిన తారు ఇటీవల రహస్యంగా లారీకెక్కి మునిసిపల్ కంట్రాక్టర్ల పంచ చేరిందని ఒక ఆరోపణ. అంతేకాదు; రోడ్లు భవనాల శాఖలో తారు గోల్మాల్ పెద్ద ఎత్తున జరుగుతూ వుందనికూడా ఫిర్యాదు పై అధికారులకు రిపోర్టు చేసినా ఫలితం వుండడం లేదనికూడా అంటున్నారు.

నిజమేనా? విచారించేవారున్నారా?

## వెనుకబడిన కులాలకు మొండి చెయ్యి

(5వ పేజీ తరువాయి)

ఐతే ఒంటేరేడా-వీళ్ళ పేర్ల వెనక 'రెడ్డి' అనే తోకవుండదు. సాదాగా జక్కా వెంకయ్య. వి. సూరకొండయ్య అని మాత్రమే ప్రచారంలో వుంటుంది. ఐతే డిక్లరేషన్ పత్రాల మీద మాత్రం పూర్తి పేరుంటుంది

భారతీయ జనతాపార్టీ ఒకేఒక అభ్యర్థిని నిలబెట్టింది- ఆయన కమ్మ: ముప్పవరపు వెంకయ్యనాయుడు. సి. పి. ఐ. ఒకే ఒక అభ్యర్థి - సర్వేపల్లిలో పద్మనాభయ్య-బ్రాహ్మణుణ్ణి నిలిపింది.

ఇదండి మన పార్టీల బండారం. ఐతే ఈ రాజకీయాల్లో కులాల ప్రసక్తి తీసుక రావడం భావ్యంకాదు అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. అయ్యా! కులాల ప్రసక్తి లేకుండా ఈ రాజకీయాలు ఎక్కడున్నాయో చెప్పగలరా? దేశంలో 80 శాతం వెనుకబడిన తరగతులకు చెందినవారేనని లెక్కలు చెప్తున్నారుకదా; మరి ఆకాశం ఈ జాబితాలో కనపడరెందువల్ల? అన్ని పార్టీలవారూ ఈ వెనుకబడిన కులాలనింతగా నిర్లక్ష్యం చేస్తున్నారంటే, దీని అర్థమేమిటి?

అసలు వెనుకబడిన తరగతులవారు ఎందుకీ అన్యాయాన్ని ఎదిరించడం లేదో అర్థంకాదు. వెనుకబడిన తరగతుల వరకు సమావేశాల పెద్దాక తీర్మానాలు చేస్తారు. కానీ ఇక్కడమాత్రం ఎందుకు మూగబోతున్నారు? ఎందుకు అడగలేకపోతున్నారు? కులసంఘాలవాళ్ళు స్థానికంగా వెంగాల్పి వరదు జరిపి గలభ చేస్తుంటారే. ఈ అన్యాయం వాళ్ళకెందుకు కనబడడంలేదు;

—ఇదండీ ఆ రాజకీయ పండితమ్మ మాటను. దీనికి సమాధానం చెప్పేదెవరు? అసలు చెప్పవలసిన సమాధానముంటూ ఏమైనావుందా?

### కబళమట!

ఈ సర్వాభ్యర్థుల కూటమిలో తెలుగు దేశం సభ జరిగింది. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారికి సహాయకులు లేక పోయారు. బెజవాడ పాపిరెడ్డిగారే అనాటి పెద్దనుపన్యాసకుడు. ఆయన ప్రసంగం ఎంతవరకు మంగాయి సాగిందో చెప్పలేము. ఉదాహరణకు- మర్యాద్యాన్నారోటం పిల్లలకుకబళం వేయడమట. ఈమాటవిన్న సదస్సులకు మనమిద్దరు నిపుణ్యం. ఇది ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు. పేద గరిబి కింద పరిపాలనమే నని అందరూ అనుకున్నారు.

—మా వి




భారతజ్యోతి మన ప్రియతమ నాయకురాలు

శ్రీమతి ఇందిరాగాంధీ

ఆశీస్సులు పొందిన నిస్వార్థ నిష్కళంక ప్రజాసేవాతత్పరులైన

ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు

| | | |
|---|---|---|
| శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి | .... | వెంకటగిరి |
| శ్రీ పట్రా ప్రకాశరావు | .... | గూడూరు |
| శ్రీమతి మయూరి లక్ష్మీకాంతమ్మ | .... | సూళ్లూరుపేట |
| శ్రీ నువ్వల వెంకటరత్నంనాయుడు | .... | రాపూరు |
| శ్రీ సి. వి. శేషారెడ్డి | .... | సర్వేపల్లి |
| శ్రీ కె. వి. సుబ్బారెడ్డి | .... | నెల్లూరు |
| శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి | .... | కోవూరు |
| శ్రీ రేబాల దశరథరామరెడ్డి | .... | అల్లూరు |
| డాక్టర్ బి సుందరరామరెడ్డి | .... | ఆత్మకూరు |
| శ్రీ ఎం. రాజమోహనరెడ్డి | .... | ఉదయగిరి |
| శ్రీ కలికి యానాదిరెడ్డి | .... | కావలి |

ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థుల విజయం
ఇందిరా గాంధీకే అఖండ విజయం
పీడిత ప్రజానీకి ఉషోదయం
రాష్ట్రాభ్యుదయానికి శుభోదయం



హస్తం గుర్తుకే ఓటు వేసి
పై అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రార్థన

- వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డి
అధ్యక్షుడు, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు, గూడూరు

# ఎన్నికల ప్రచారంలో సినీజీవు లెవరెవరు?

'కలవారి సంసారం' చిత్రం వాల్ పోస్టర్లలో కృష్ణ బొమ్మకు రాజకీయ ప్రాధాన్యం వుందా అని పరిశీలకులు అను కుంటున్నారు హస్తం గుర్తు చూపిస్తున్న కృష్ణ బొమ్మ అది. అంటే దాని అర్థం కృష్ణ ఇందిరా కాంగ్రెసును బలపరుస్తు న్నాడు అని కాంగ్రెస్ (ఐ)వారు చెప్పు కుంటున్నారు. ఈప్రచారం జోరుగా సాగు తూంది.

పైగా ఇటీవల హైదరాబాదులో కృష్ణ అభిమానుల సంఘంవారు వెలువరించిన వాల్ పోస్టరుకూడా కొంత సంచలనం కల్గించాయి. ఎన్. టి. ఆర్. ను పదితలల రావణాసురుడుగా చిత్రిస్తూ వేశారా వాల్ పోస్టర్లు. అవి కృష్ణ అభిమానసంఘం వేసినందువల్ల: ఎవరో కావాలని ఆపేరు మీద వేశారని కొందరన్నారు. అను కున్నారు. ఐతే కృష్ణ అభిమానసంఘం వాన్ని ఖండించకుండా, కృష్ణ మందలించకుండా జరగటం వల్ల దాని వెనుక కృష్ణ అభిమానులున్నారన్న అను మానం ధృవపడింది

ఐతే ఇంతకూ కృష్ణ ఎన్నికల ప్రచా రంలోకి దిగి, ఎన్. టి. ఆర్. ను ఢీకొన బోతాడా అంటే, ఇదమిత్థంగా సమాధానం లేదు. ఒక వదంతిమాత్రం వినవస్తూంది. ఇందిరాకాంగ్రెసు ప్రముఖులు కృష్ణను కలుసుకొని, సహాయం అర్థించారని; ఆయన 'అవసరమైతే రంగంలో దిగగల నని హామీయిచ్చారని' అంటున్నారు. మరి ఆ 'అవసరం' అన్నదెప్పుడు కల్గు తుంది, అసలు కల్గుతుందా లేదా అన్నది మనకు ఊహకు మేతగా మిగిలిపోయింది.

కృష్ణకు రామారావుకు వ్యక్తిపరంగా విభేదాలున్నమాట వాస్తవమే ఐతే అవి సినీపరిశ్రమనుండి రాజకీయరంగంలోనికి ఎగబ్రాకుతాయా అన్నది చూడాలి.

కృష్ణ విషయం అటుంచి. సినీపరిశ్రమ నుంచి ఎవరెవరైనా ఎన్నికలప్రచారంలోనికి రాబోతున్నారా అన్నదికూడా యిప్పటికి తేలవలసివున్నదిగావుంది. కాంగ్రెస్ ఐ వాయి కుల దృష్టి అక్కినేని మీద వుంది: ఆయన నైతేనే ఎన్. టి. ఆర్. కు సమవుజ్జీగా వుండగలడనే అభిప్రాయం వుంది. అందు కోసం ప్రయత్నం కూడా జరిగిందని; ఐతే అది ఫలించలేదని అంటున్నారు.

సినిమా

శివాజీగణేశన్ ద్వారా అక్కినేనిని అప్రోచించారట రాజీవ్ గాంధీ. ఆంధ్రలో కాంగ్రెస్ ఐ కి సహాయం చెయ్యాల్సిందిగా కోరారట రామారావు రాజకీయాల్లో దిగడం తనకూ యిష్టంలేదని అంటూ, ఐతే తనకు ఆరోగ్యం సరిగాలేదని, రాజ కీయాల్లో దిగి ఎన్నికలప్రచారానికి తిరగ గల పరిస్థితిలో తానిప్పుడులేనని ఆయన చెప్పాడట. 'నాప్పాంచిక తాహ వ్యక తప్పించుకతిరగడంతో అక్కినేనికి వెం టిన వారు మరొకరులేరు.

ఇకపోతే రెండవశ్రేణినటుల్లో మోహన్ బాబు రాజకీయంగా రంగంలోదిగి మంత్రి చంద్రబాబునాయుడికి మద్దతు యిస్తు న్నాడు. మాదాల రంగారావు సి.పి.ఐ.కి చెందినవాడు: కాబట్టి ఆయన ఆపార్టీ అభ్యర్థులను బలపరచనున్నాడు. ప్రభా కర రెడ్డికూడా ఇందిరాకాంగ్రెసు రంగు పూసుకొంటాడని అనుకొంటున్నారు. జమున వరే భజనబృందంతో దేశం మీద పడబోతుందట అకారణంగా వెంటిన ముఖ్యులకోకలిసి బ్రకత దగాలు పగ్గాలు తయారుచేయడమేకాక, అమే

## మమతకు పెళ్లయిపోయింది!

తారగా రాణించలేక ఉపపాత్రలతో కాలం వెళ్ళబుచ్చుతున్న మమత హఠాత్తుగా శ్రీమతి అయిపోయింది. వరుడు ఎవరో కాదు- ఆమె బావేనట. పేరు రామకృష్ణ: విశాఖపట్నంలో ఉద్యోగమట. మొన్నాక రోజున విశాఖపట్నంలో యిద్దరికీ పెళ్లి చప్పుడు కాకుండా మూడుముళ్లేగాక. పెళ్ళి యినా సినిమాల్లో మాత్రం నటించడం మానవంటూంది మమత.

వ్యాసంగా శ్రీకృష్ణతులాభారం నాటకం ప్రదర్శిస్తూ ఊరూరా తిరగబోతుందట. మరి కృష్ణతులాభారానికీ ఈనాటి ఎన్ని కలకు ఏమి సామ్యమో నాటకం చూడనిదే మనకు అర్థంకాదు.

ఎన్. టి. ఆర్. పక్షంగా ఎవరెవరు రంగంలో దిగుతారో యిప్పటికింకా తేట తెల్లంకాలేదు. ఆయన అనుకుంటే చాలా మంది దిగుతారుగానీ, అసలు తానుచేస్తే ఎదుటివారికూడా ఊర్కోరుకదా అని ఆయన ఆలోచిస్తుండవచ్చు. తాను ఇద్దర్ని దింపితే, కాంగ్రెస్ ఐ ఒక్కరినైనా దింపక తప్పదు. అప్పుడు ఈపోరాటం హోరా హోరీ అవుతుంది; పరిశ్రమలో తన మీదవున్న వ్యతిరేకత వెల్లడవుతుంది. బహుశా ఈఉద్దేశంతో ఆయన వెనకాడు తుండవచ్చు.

పోతే, జయసుధ భర్త రాజేంద్ర ప్రసాద్ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేస్తు న్నా . ఆయనతరఫున జయసుధ ప్రచా రానికి తిరుగుతుందో లేదో చూడాలి.

○

# మద్రాసు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఇంత నాసిరకంగా ఉందా?

'అనంతరాగాలు'- పేరు బాగుంది. సినిమాకూడా బాగుంటుందేమోననుకొని వెళితే, పరమరోత.

పైగా ఇది మద్రాసుఫిల్మ్ ఇన్‌స్టి ట్యూట్‌లో శిక్షణపొందినవారు తీసిన చిత్రమట. మద్రాసు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఎంత నాసిరకం సరుకును తయారుచేసి వదలుతోందో ఈచిత్రంచూస్తే తెలిసి పోతుంది.

ఇదొక భగ్నప్రేమికుని కథ అని దర్శకుడు మనల్ని నమ్మమంటాడుగానీ, నిజానికిదొక పరమ మూర్ఖాగ్రేసరుని కథ మరి? అనే మొద్దబ్బాయి రాణి అనే అందాలరాశిని బంగారు చిలకను ప్రేమిం చడంవరకైతే బాగానేవుంటుందికాని, తర్వాత ఆమె నేన్నిన్ను ప్రేమించడంలేదు మొర్రో అని ఎంత మొత్తుకున్నా వసేమిరా వినకుండా వెంటబడటం, కాలేజీలో ఎక్కడంటే అక్కడ అడ్డుపడటం, ఆమెకు కాబోయే భర్తకు అనుమానం కల్గేట్టు యింటికి ప్రవేశించి గొడవ చేయడం, కడకు ఆమెనిరాకరిస్తే, దగ్గుతూ మంచంపట్టి నాటకం- ఇదంతా భగ్నప్రేమకు లక్షణాలో ఏమో తెలియదుగాని, ఇందులో ప్రేమకంటే కొట్టొచ్చినట్టు కనబడేది మూర్ఖత్వం.

కథాంతంలో రాణికి మంచి పైకల్గింది బాక్సాలిటిమైన జాలేకాని, గాఢమైన ప్రేమకాదు. అదిప్రేమే అని ఆమె అను కున్నా, దర్శకుడనుకున్నా; అంతకంటే పొరబాటు మరొకటుండదు తన రాణి నిరాకరించడంవలనే ఆమె జాలి పొంగి గతిలేక వచ్చింది; లేకపోతే అది ఆమె గుండె పొరల్లోనే అణిగిపోయుండేది- ఈ భావ్యాలకి రావాలేగాన్ని ఆమె జీవితాని కంతటికి పరవి. ఆమెకు అవివాహితగా మిగల్చడం ఏమిన్యాయం? చితంత వివా

## అనంత రాగాలు

హాలను ప్రోత్సహించాల్సినరోజుల్లో, కాని పెళ్లికి ఆమె బలి అయి జీవితమంతా విధవరాలుగా గడిపినట్లు చూపడం విప్లవంకంటే వెనకచూపుకాదా?

చీకటింపువేగాడు, సినిమా ప్రక్రియ మీదగానా దర్శకుడు ప్రాకర్షించేటు అవగాహన ఎన్న త్రిశేసు ఏ భావాన్ని ఎంతవరకు ప్రకటించాలి. ఏసన్నివేశాన్ని ఎంతలో ముగించాలన్నది దర్శకుడికి తెలియకపోతే నాటకం వ్యాపారమైతే వస్తుంది కానీ, మరి అంతే

— గోరక 10 పటేల్




ప్రతి మిక్సరుతో
రూ. 22/- విలువకలిగిన
స్టెయిన్‌లెస్ స్టీలు బాక్సు
ఉచితం
-నెలూరు జిల్లా స్టాకిస్టులు-
సాయినాథ్
అండ్ కంపెని
ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్: 5078



మువ్వ గోపాలుడు
మాయంచేసిన
వెన్నముద్దల రుచి
మీరు చూడాలా!
మురళీకృష్ణ స్వీట్స్
ఆ మధుర రుచి
మీ కందిస్తుంది,
రండి!

మురళీకృష్ణ స్వీట్స్
మద్రాసు బస్టాండు-నెల్లూరు.




HALLWYN REFRIGERATORS
WITH FANTASTIC OFFSEASON DISCOUNT PLUS
ONE TABLE TOP FREE WITH 165 Ltrs. REFRIGERATORS
AUTHORISED DEALERS
REDDY & REDDY
TRUNK ROAD, NELLORE.
Phones: Off. 3666 Res: 5001
NAGA



# జనార్ధన్
# నా అభ్యర్థి
# అతని విజయమే
# నా విజయం!

-ఇందిరా గాంధీ





## వెంకటగిరి ఓటర్లకు విజ్ఞప్తి

వెంకటగిరి నియోజకవర్గం అభ్యర్థిగా ఇందిరా గాంధీ నన్ను నిర్ణయించిన విషయం మీకు తెలిసిందే. వెంకటగిరి ప్రజలతో, సమస్యలతో నాకు సన్నిహిత సంబంధంవుంది. నాకు అఖండ విజయం చేకూర్చి వెంకటగిరి నియోజకవర్గం బహుముఖాభివృద్ధికి నా సేవలను వినియోగించుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను. నేను అన్ని గ్రామాలు స్వయంగా సందర్శించి మీ అందరినీ కలసుకోగలను.

-నేదురుమల్లి జనార్ధనరెడ్డి

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1. (A.P.)